# శాతవాహన యుగానంతరం - 2

1. 'గణితసార సంగ్రహం' అనే గ్రంథాన్ని తెలుగులో ఎవరు రాశారు?
   ఎ) యుద్ధ మల్లుడు బి) నారాయణ భట్టు సి) పావులూరి మల్లన డి) పాండు రంగడు
2. మహా భాగవత కర్త బమ్మెర పోతన ఎవరి రాజ్యంలో ఉంది?
   ఎ) కాకతీయులు బి) రెడ్డి రాజులు సి) రాచకొండ వెలమలు డి) వేంగి చాళుక్యులు
3. రెడ్డి రాజ్య స్థాపకుడు?
   ఎ) ప్రోలయ వేమారెడ్డి బి) పెదకోమటి వేమారెడ్డి సి)అనవోతారెడ్డి డి) రాచవేమారెడ్డి
4. కాకతీయ సామ్రాజ్య స్థాపకుడు?
   ఎ) హరిహర రాయలు బి) గణపతి దేవుడు
   సి) మొదటి బేతరాజు డి) మొదటి ప్రోలరాజు
5. 'కుమార సంభవం'ను ఎవరు రచించారు?
   ఎ) శ్రీనాథుడు బి) పాల్కురికి సోమన సి) నన్నెచోడుడు డి) పోతన
6. హన్మకొండలోని వేయిస్తంభాల గుడి (రుద్రేశ్వరాలయం)ని ఎవరు నిర్మించారు?
   ఎ) మొదటి ప్రోలరాజు బి) గణపతి దేవుడు
   సి) రుద్ర దేవుడు డి) మూడో ప్రతాపరుద్రుడు
7. కాకతీయ రాజుల్లో అగ్రగణ్యుడు?
   ఎ) ప్రతాపరుద్రుడు బి) గణపతి దేవుడు సి) రుద్ర దేవుడు డి) మహాదేవుడు
8. వెలమల రాజధాని రాచకొండ ఏ జిల్లాలో (ప్రస్తుతం) ఉంది?
   ఎ) ప్రకాశం బి) గుంటూరు సి) నల్గొండ డి) కృష్ణా
9. పాలంపేటలోని రామప్ప దేవాలయాన్ని ఎవరి కాలంలో నిర్మించారు?
   ఎ) గణపతి దేవుడు బి) రుద్రమదేవి సి) ప్రతాప రుద్రుడు డి) రుద్రదేవుడు
10. 'క్రీడాభిరామం' గ్రంథకర్త?
    ఎ) ప్రతాప రుద్రుడు బి) పాల్కురికి సోమన
    సి) అప్పయార్యుడు డి) వినుకొండ వల్లభాచార్యుడు
11. కాకతీయుల రాజధానిని హన్మకొండ నుంచి ఓరుగల్లుకు ఏ కాకతీయ ప్రభువు మార్చారు?
    ఎ) మనుమసిద్ధి బి) రుద్రదేవుడు సి) ప్రతాపరుద్రుడు డి) గణపతి దేవుడు
12. గణపతి దేవుని శివదీక్ష గురువు ఎవరు?
    ఎ) పాల్కురికి సోమనాథుడు బి) పండితారాధ్యుడు
    సి) బసవేశ్వరుడు డి) విశ్వేశ్వర శంభుడు

13. నల్గొండ జిల్లాలోని పానగల్లు దేవాలయాన్ని ఎవరు నిర్మించారు?

ఎ) విజయనగర రాజులు  బి) రెడ్డి రాజులు

సి) రాచకొండ వెలమరాజులు  డి) కాకతీయ రాజులు

14. రెడ్డిరాజుల కాలంలో ఘనంగా జరిగిన ఉత్సవాలేవి?

ఎ) నవరాత్రులు  బి) వసంతోత్సవాలు  సి) కోడిపందాలు  డి) గుఱ్ఱపు పందాలు

15. కవిబ్రహ్మ తిక్కనామాత్యుడు ఎవరి ఆస్థానకవి?

ఎ) రాచకొండ అనవోతా నాయుడు  బి) ప్రోలయ వేమారెడ్డి

సి) మనుమ సిద్ధి  డి) అళీయ రామరాయలు

16. 'నృత్య రత్నాకరం' అనే నాట్యశాస్త్ర గ్రంథకర్త?

ఎ) వినుకొండ వల్లభాచార్యుడు  బి) లకుమాదేవి

సి) జాయపసేనాని  డి) హేమాద్రి రెడ్డి

17. కాకతీయుల కాలంలో విదేశీ వ్యాపారం ఏ ఓడరేవు ద్వారా నిర్వహించారు?

ఎ) బ్రోచ్  బి) పులికాట్  సి) మోటుపల్లి  డి) మైపాడు

18. భారతదేశంలో రాజ్యమేలిన మొట్టమొదటి హిందూ వనిత?

ఎ) ఝూన్సీ రాణి  బి) గౌతమీ బల్సార  సి) రుద్రమదేవి  డి) తిరుమల దేవి

19. తిక్కన సోమయాజి ఏ రాజు ఆస్థానాన్ని సందర్శించి తన ప్రభువు మనుమసిద్ధికి సాయం చేయాలని అడిగాడు?

ఎ) ప్రతాపరుద్రుడు  బి) గణపతి దేవుడు

సి) ప్రోలయ వేమారెడ్డి  డి) రాజరాజనరేంద్రుడు

20. 'ప్రతాపరుద్రయనం' గ్రంథకర్త?

ఎ) విద్యానాధుడు  బి) ప్రతాపరుద్రుడు  సి) వల్లభా చార్యుడు  డి) సాయనా చార్యుడు

21. ఇటలీ యాత్రికుడు మార్కోపోలో ఆంధ్రదేశాన్ని ఎవరి కాలంలో సందర్శించాడు?

ఎ) శ్రీకృష్ణ దేవరాయులు  బి) గణపతి దేవుడు

సి) రుద్రమదేవి  డి) రెండో హరిహర రాయులు

22. పండితారాద్య చరిత్ర, బసవపురాణం రచించిన కవి?

ఎ) పండితారాద్యుడు  బి) పాల్కురికి సోమనాధుడు

సి) బసవేశ్వరుడు  డి) వల్లభాచార్యుడు

23. ఆంధ్ర మహాభారత రచనను పూర్తి చేసిన కవిత్రయంలో ఒకరైన ఎఱ్ఱప్రగడ ఎవరి ఆస్థాన కవి?

ఎ) మనుమ సిద్ధి  బి) రాజరాజనరేంద్రుడు

సి) ప్రోలయ వేమారెడ్డి  డి) రెండో హరిహర రాయలు

24. కాకతి రుద్రమదేవి సేనాపతులలో తిరుగుబాటు చేసిందెవరు?

ఎ) నిస్సంక మల్లుడు బి) గణపతి దేవుడు

సి) అంబదేవుడు డి) రేచర్ల రుద్రుడు

25. కాకతీయుల వాస్తు శిల్పం ఏ సంప్రదాయాన్ని అనుకరిస్తుంది?

ఎ) వేంగి చాళుక్యులు బి) పశ్చిమ చాళుక్యులు సి) శాతవాహనులు డి) రాష్ట్రకూటులు

26. కాకతీయ రాజుల్లో చివరివాడు?

ఎ) గణపతి దేవుడు బి) మహదేవుడు సి) రుద్రమదేవి డి) ప్రతాపరుద్రుడు

27. ప్రతాపరుద్రుడు రుద్రమదేవికి ఏమవుతాడు?

ఎ) కొడుకు బి) సోదరుడు సి) మనుమడు డి) అల్లుడు

28. హన్మకొండలో వేయిస్తంభాల గుడిని ఏ కాకతీయ రాజు నిర్మించాడు?

ఎ) గణపతి దేవుడు బి) రుద్రమదేవి

సి) రెండో ప్రతాపరుద్రుడు డి) మొదటి ప్రతాపరుద్రుడు

29. నాయంకర పద్ధతిని ప్రవేశపెట్టిన మొట్టమొదటి రాజులు ఎవరు?

ఎ) వేంగి చాళుక్యులు బి) రెడ్డి రాజులు సి) కాకతీయులు డి) విజయనగర రాజులు

30. రామప్ప చెరువును ఎవరు నిర్మించారు?

ఎ) గణపతి దేవుడు బి) ప్రతాపరుద్రుడు సి) రుద్రదేవుడు డి) మొదటి బేతరాజు

31. మల్లికార్జున పండితారాధ్యుడు ఎవరి సమకాలీకుడు?

ఎ) ప్రతాపరుద్రుడు బి) రెండో ప్రోలరాజు సి) రుద్రదేవుడు డి) గణపతి దేవుడు

32. ప్రతాపరుద్రుని ఓడించి బంధీ చేసి ఢిల్లీకి తీసుకొని పోయిన ఢిల్లీ సుల్తాన్ ?

ఎ) అలాఉద్దీన్ ఖిల్జీ బి) ఉలూగ్ ఖాన్ సి) ఖుస్రుఖాన్ డి) మాలిక్ కపూర్

33. 'నీతిసార' గ్రంథకర్త?

ఎ) మడక సింగన బి) ప్రతాపరుద్రుడు

సి) నాచన సోముడు డి) జాయపసేనాని

34. కాకతీయ సామ్రాజ్యంలో గ్రామ సేవకులను ఎలా పిలిచేవారు?

ఎ) కరణాలు బి) పటేల్ సి) అయ్యంగార్లు డి) నాయంకరులు

35. 'రంగనాథ రామాయణం'ను ద్విపదలో రాసిన రచయిత?

ఎ) గోన బుద్ధారెడ్డి బి) ప్రోలయ వేమారెడ్డి సి) తిక్కన డి) కేతన

36. విజయవిలాసం, సారంగధర చరిత్రం గ్రంథాల రచయిత?

ఎ) కల్లినాథుడు బి) నంది తిమ్మన సి) నాచన సోముడు డి) చేమకూర వేంకటకవి

37. 'ప్రతాపరుద్ర యశోభూషణం' గ్రంథకర్త?

ఎ) ప్రతాపరుద్రుడు బి) వల్లభా చార్యుడు సి) అగస్త్యుడు డి) విద్యానాథుడు

SAKSHI

38. ప్రతాపరుద్రుడు ఢిల్లీ సుల్తాన్ చేతిలో ఓడిపోయి బందీయై నర్మదానదిలో దూకి ఆత్మహత్య చేసుకొన్న సంవత్సరం?

ఎ) క్రీ.శ 1323 బి) క్రీ.శ 1336 సి) క్రీ.శ 1509 డి) క్రీ.శ 1373

39. సుమతీ శతకం ‘ నీతిశాస్త్రముక్తావళి’ రచయిత?

ఎ) నన్నెచోడుడు బి) బద్దెన సి) కొలని ప్రతాపరుద్రుడు డి) విశ్వనాథుడు

40. గణపతి దేవుని శివ దీక్ష గురువు?

ఎ) పండితారాధ్యుడు బి) విశ్వేశ్వర శంభుడు

సి) రామేశ్వర పండితుడు డి) పాల్కురికి సోమనాథుడు

41. కాకతీయుల రాజ లాంఛనం?

ఎ) నంది బి) సింహం సి) వరాహం డి) ఏనుగు

42. కాకతీయ రుద్రమదేవి చేసిన యుద్ధాల్లో అతి ముఖ్యమైనదాన్ని ఎవరితో చేసింది?

ఎ) అంబరదేవుడు బి) అల్లావుద్దీన్ ఖిల్జీ

సి) మహాదేవుడు డి) రాచకొండ అనవోతారెడ్డి

43. అద్వైతమత స్థాపకుడు శంకరాచార్యుడు ఏ శతాబ్ధంలో జన్మించెను?

ఎ) క్రీ.శ. 8వ శతాబ్ధి బి) క్రీ.శ. 6వ శతాబ్ధి

సి) క్రీ.శ. 12వ శతాబ్ధి డి) క్రీ.శ. 14వ శతాబ్ధి

44. విష్ణుభక్తి ప్రచారకుడైన రామానుజాచార్యులు అవలంభించిన మతం?

ఎ) ద్వైతం బి)అద్వైతం సి) విశిష్టాద్వైతం డి) పైవేవి కావు

45. మద్వాచార్యుల మత వాదం

ఎ) ద్వైతం బి)అద్వైతం సి) విశిష్టాద్వైతం డి) పైవేవి కావు

46. కాకతీయుల కాలంలో విరసిల్లిన పండిత్రయం?

ఎ) పాల్కురికి సోమన, శ్రీపతి పండిత, మంచన పండిత

బి) బసవేశ్వరుడు, పాల్కురికి సోమన, పండితారాధ్యుడు

సి) నాచనసోముడు, పండితారాధ్యుడు, నన్నెచోడుడు

డి) శ్రీపతి పండిత, మల్లికార్జున పండిత, మంచన పండిత

47. రామానుజాచార్యుడు ప్రచారం చేసిన మతం?

ఎ) వైష్ణవ బి) శైవ సి) వరశైవ డి) బౌద్ధమతం

48. కాకతీయులు నిర్మించిన రామప్ప దేవాలయంలో నర్తకి రూపంలో ఉన్న స్త్రీ విగ్రహాలను ఏ విధంగా పిలుస్తారు?

ఎ) మదనిక బి) మేనక సి) అజంతా డి) ఊర్వశి

49. హన్మకొండ సమీపంలోని కాకతి పద్మాక్షి దేవాలయాన్ని ఏ కాకతీయ రాజు నిర్మించారు?

ఎ) రెండో ప్రోలరాజు బి) రెండో బేతరాజు సి) రుద్రదేవుడు డి) గణపతిదేవుడు

50. కాకతీయుల కాలంలోని ప్రధాన ఓడరేవు?

ఎ) మైసోలియా బి) మోటుపల్లి సి) కల్యాణి డి) భీముని పట్నం

<u>జవాబులు</u>

| | | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | సి | 2. | సి | 3. | ఎ | 4. | సి | 5. | సి | 6. | సి | 7. | బి |
| 8. | సి | 9. | ఎ | 10. | డి | 11. | డి | 12. | డి | 13. | డి | 14. | బి |
| 15. | సి | 16. | సి | 17. | సి | 18. | సి | 19. | బి | 20. | ఎ | 21. | సి |
| 22. | బి | 23. | సి | 24. | సి | 25. | బి | 26. | డి | 27. | సి | 28. | డి |
| 29. | సి | 30. | ఎ | 31. | సి | 32. | బి | 33. | బి | 34. | సి | 35. | ఎ |
| 36. | డి | 37. | డి | 38. | ఎ | 39. | బి | 40. | బి | 41. | సి | 42. | సి |
| 43. | ఎ | 44. | సి | 45. | ఎ | 46. | డి | 47. | ఎ | 48. | ఎ | 49 | ఎ |
| 50. | బి | | | | | | | | | | | | |

SAKSHI